# టీఎస్ టీఆర్‌టీ స్కూల్ అసిస్టెంట్ మోడల్ పేపర్

ప్రతిభ

No. of Questions: 160 Maximum Marks: 80 Time: 2.30 Hrs

**(నిన్నటి తరువాయి)**

**127.** కిందివాటిలో 'ఇన్‌పుట్' యంత్రాలు ఏవి?
1) కీబోర్డ్ 2) మౌస్ 3) 1, 2 4) ఏదీకాదు

**128.** కిందివాటిలో కంప్యూటర్ CPU లో భాగాలు ఏవి
1) జ్ఞప్తి లేదా భద్రపరిచే స్థలం
2) నియంత్రణ విభాగం
3) అంకగణిత తార్కిక విభాగం 4) పైవన్నీ

**129.** కిందివాటిలో గణిత స్వభావం ఏది?
i) అమూర్తత్వం ii) తార్కికత
iii) సరిచూసే స్వభావం iv) సౌందర్య లక్షణం
1) i, ii, iii 2) ii, iii, iv 3) i, iii, iv 4) పైవన్నీ

**130.** కిందివాటిలో పైథాగరస్‌కు సంబంధించిన అంశం?
i) ఎక్కువ కృషి చేసిన అంశం - వైశాల్యం
ii) త్రిభుజ సంఖ్యల పరిచయం
iii) పైథాగరియన్ త్రికాలు
iv) గణిత విజ్ఞానాన్ని సంగీతంలో ప్రవేశపెట్టడం
1) i, ii, iii 2) i, ii, iv 3) ii, iii, iv 4) పైవన్నీ

**131.** థేల్స్, పైథాగరస్, ప్లాటో మొదలైన ఈజిప్ట్, గ్రీకు గణిత మేధావులు కనుక్కున్న గణిత విషయాలను క్రమబద్ధీకరించి 'ఎలిమెంట్స్' (Elements) అనే గొప్ప గ్రంథాన్ని రచించిన శాస్త్రవేత్త?
1) యూక్లిడ్ 2) ఆర్కిమెడిస్
3) డయాఫాంటస్ 4) నికోమాకస్

**132.** సాయి అనే విద్యార్థిని టీచర్ స్తూపం, శంకువు లక్షణాలను పోల్చమన్నారు. సాయి వాటి లక్షణాలను పోల్చగలిగితే ఆ విద్యార్థి సాధించిన లక్ష్యం?
1) జ్ఞానం 2) అవగాహన
3) వినియోగం 4) నైపుణ్యం

**133.** పడవలు, రైలు ఇంజిన్లు, ఆటోమొబైల్స్, విమానాలు మొదలైన వాటి నిర్మాణంలో గణితాన్ని ఉపయోగిస్తారు. ఇది ఏ విద్యా విలువను సూచిస్తుంది?
1) కళాత్మక విలువ 2) క్రమశిక్షణా విలువ
3) ప్రయోజన విలువ 4) సాంస్కృతిక విలువ

**134.** కిందివాటిలో వినియోగం అనే లక్ష్యానికి చెందిన స్పష్టీకరణ?
i) సమస్యలోని దత్తాంశాన్ని, సారాంశాన్ని కనుక్కోవడం
ii) ప్రమాణానుగుణంగా వర్గీకరించడం
iii) పరస్పర సంబంధాలను స్థాపించడం
iv) ఫలితాలను తెలపడం
1) i, ii, iii 2) i, iii, iv 3) ii, iii, iv 4) i, ii, iv

**135.** "ఒక సమబాహు త్రిభుజ వైశాల్యం $64\sqrt{3}$ చ.సెం.మీ. అయితే దాని ఎత్తు ఎంత?" అనే సమస్య పరిష్కారానికి హేమ అనే విద్యార్థిని సరైన పద్ధతిని ఎంపిక చేస్తే ఆమె సాధించిన లక్ష్యం?
1) జ్ఞానం 2) నైపుణ్యం
3) అవగాహన 4) వినియోగం

**136.** సౌమ్య అనే విద్యార్థి లాభ, నష్టాలకు సంబంధించిన సులభమైన సమస్యల సాధనలో మనోగణనలను వేగంగా, కచ్చితంగా చేయగలిగితే ఆ విద్యార్థి సాధించిన లక్ష్యం ఏది?
1) నైపుణ్యం 2) వినియోగం
3) జ్ఞానం 4) అవగాహన

**137.** దత్త సమస్యలో తెలిసిన, కనుక్కోవలసిన అంశాల మధ్య ఉన్న ప్రాథమిక సంబంధాలను నిర్ణయించడానికి సహాయపడేలా పటరూపంలో విద్యార్థికి సమస్యను ఇస్తే, అది ఏ రకమైన సమస్యా పరిష్కార పద్ధతి?
1) విశ్లేషణ పద్ధతి 2) సదృశ్య పద్ధతి
3) రేఖాచిత్ర పద్ధతి 4) చిత్రీకరణ పద్ధతి

**138.** ఆగమన పద్ధతికి చెందని లక్షణం ఏది?
1) మూర్త విషయాల నుంచి అమూర్త విషయాలకు దారి తీస్తుంది
2) ప్రత్యేకాంశాల నుంచి సామాన్యీకరణానికి అవగాహన కలిగిస్తుంది
3) సామాన్యీకరణ నుంచి ప్రత్యేక అంశాలకు అన్వయిస్తుంది
4) ఉదాహరణల నుంచి సామాన్య సూత్రాలను ఆవిష్కరిస్తుంది

**139.** ప్రవచనాలు, సిద్ధాంతాలు ఎలా నిరూపించాలో వివరణ ఇచ్చే బోధనా పద్ధతి ఏది?
1) నిగమన 2) విశ్లేషణ
3) సంశ్లేషణ 4) అన్వేషణ

**140.** సంశ్లేషణా పద్ధతికి చెందిన అంశం?
i) ఆలోచనా ప్రక్రియ ii) ఆలోచనా ఫలితం
iii) గణిత గ్రంథ రచనలో ఉపయోగపడుతుంది
iv) ప్రతి సోపానానికి హేతువు ఉద్దేశం ఉంది
1) i, ii 2) ii, iii 3) i, ii, iii 4) ii, iii, iv

**141.** కళ్లు, చెవులను అనుసంధానం చేస్తూ విద్యార్థుల ఏకాగ్రతను పెంపొందించే గణిత బోధనా సాంకేతిక విధానం?
1) మౌఖిక పని 2) రాత పని
3) ఆవర్తన పని 4) వేగం, కచ్చితత్వం

**142.** గణిత సమస్యా సాధనలో విద్యార్థి వేగంగా గణనలు చేయాలంటే కింది ఏ లక్షణాన్ని విద్యార్థిలో పెంపొందించాలి?
i) కచ్చితత్వం ii) నియోజనాల కాల పరిమితి
iii) సులభ మార్గాలను అనుసరించడం
iv) ఉపకరణాల ఉపయోగాన్ని తగ్గించడం
1) i, ii, iii 2) ii, iii, iv
3) i, iii, iv 4) i, ii, iii, iv

**143.** ఉపాధ్యాయుడు తాను బోధించాల్సిన పాఠ్యాంశం ద్వారా ఏ లక్ష్యాలు సాధించాలనుకుంటున్నాడు, ఏ బోధనా పద్ధతులు అవలంబించాలి, ఏ బోధనోపకరణాలు ఉపయోగించాలి, అభ్యసనా కృత్యాలు ఏ విధంగా ఉండాలి? ఎలాంటి మూల్యాంకన విధానాలు అవలంబించాలి? మొదలైన ప్రశ్నలకు సమాధానాలు దేని ద్వారా లభిస్తాయి?
1) వార్షిక పథకం 2) యూనిట్ పథకం
3) పాఠ్య పథకం 4) పైవన్నీ

**144.** కిందివాటిలో పర్యవసాన లేదా అంత్యవ్యాసక్తికి చెందిన అంశం?
i) బోధనాభ్యసన కృత్యాలు ii) అన్వయం
iii) పునర్విమర్శ iv) విషయ సమర్పణ
1) i, ii 2) ii, iii 3) ii, iii, iv 4) i, iii, iv

**145.** "అభ్యాసకుడు విహంగ వీక్షణం చేయగల సంబంధిత పెద్ద విషయ భాగమే యూనిట్" అని నిర్వచించింది?
1) హెర్బర్ట్ 2) సాంఫోర్డ్
3) ప్రెస్టన్ 4) బోసింగ్

**146.** "అర్ధవృత్తంలోని కోణం లంబకోణం" అనే సిద్ధాంతాన్ని నిరూపించేందుకు ఉపయోగపడే బోధనోపకరణం?
1) జియో బోర్డ్ 2) గ్రిడ్ పేపర్
3) చార్టులు 4) నల్లబల్ల

**147.** ఫ్లానెల్ బోర్డ్ ద్వారా చేయదగిన కృత్యం?
i) బోధించాల్సిన అంశాన్ని వరుస క్రమంలో బోధించవచ్చు
ii) సూత్రం రాబట్టడం
iii) ఒక పటం నుంచి మరొక పటం ఏర్పడే విధం
1) i, ii 2) ii, iii 3) i, ii 4) i, ii, iii

**148.** సర్పిలాకార పద్ధతి ప్రయోజనం?
1) అభ్యసనంలో సమగ్రమైన దృక్పథం కలిగేలా ఉంటుంది
2) ఒక శీర్షికను పూర్తిగా నేర్చుకోవటానికి వీలవుతుంది
3) శీర్షికపై సమగ్రమైన దృష్టి ఉంటుంది
4) శీర్షికపై అభ్యాసకుడి బలం, బలహీనతలు ఉపాధ్యాయుడికి తెలుస్తాయి.

**149.** పాఠశాలలో గణిత క్లబ్‌ను ప్రారంభించాల్సిన ఆవశ్యకతను తెలిపింది?
1) మొదలియార్ కమిషన్ 2) కొఠారి కమిషన్
3) జాతీయ విద్యా విధానం, 1986
4) ఈశ్వరీబాయ్ పటేల్ కమిషన్

**150.** గణిత ప్రయోగశాలలోని పరికరం?
i) ఇంటర్నేషనల్ మెట్రిక్ సిస్టమ్ చార్ట్
ii) జియో బోర్డ్
iii) మాజిక్ స్క్వేర్స్ iv) టాన్ గ్రామ్
1) i, ii, iii 2) ii, iii, iv
3) i, iii, iv 4) i, ii, iii, iv

**151.** గణితంలో ప్రతిభావంతులైన విద్యార్థులకు కలిగించే పుష్టీకరణ కార్యక్రమం?
1) కఠిన సమస్యలను పరిష్కరించడానికి ప్రోత్సహించడం
2) ప్రజ్ఞతో కూడిన ఎక్కువ నియోజనాలు ఇవ్వడం
3) స్వయంగా జ్ఞానాన్ని అన్వేషించడం, పరిశోధించడాన్ని ప్రోత్సహించడం
4) పైవన్నీ

**152.** హంటర్ స్కోర్‌కార్డ్‌లో పాఠ్యపుస్తక నాణ్యత నిర్ధారణకు అభ్యాసాలకు కేటాయించిన మార్కులు?
1) 140 2) 250 3) 300 4) 1000

**153.** లక్ష్మీనారాయణ అనే గణిత ఉపాధ్యాయుడు శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు వేడుక నిర్వహించడం సాధ్యం కాకపోవడంతో ఆ గణిత శాస్త్రవేత్త ఫొటోను, అతడి వివరాలను, కృషిని సంక్షిప్తంగా ప్రదర్శించడానికి ఉపాధ్యాయుడికి కిందివాటిలో ఉపయోగపడేది?
1) ఫ్లానెల్ బోర్డ్ 2) నోటీస్ బోర్డ్
3) బులెటిన్ బోర్డ్ 4) పెగ్ బోర్డ్

**154.** "మూల్యాంకనం అనేది ఒక అవిరళ ప్రక్రియ, మొత్తం విద్యా వ్యవస్థలో ఒక సమైక్య భాగమై ఉండి విద్య అన్ని లక్ష్యాలతో దగ్గర సంబంధం కలిగి ఉంటుంది" అని అభిప్రాయపడింది?
1) హేగన్ 2) కొఠారి
3) థార్న్ డైక్ 4) బేకన్

**155.** లోపనిర్ధారణ నికషకు చెందిన అంశం?
1) విద్యార్థి సాధనను తెలుపుతుంది
2) ఎప్పుడు అవసరం అనుకుంటే అప్పుడు నిర్వహించవచ్చు
3) నిర్ణీత సమయంలో మాత్రమే నిర్వహించాలి.
4) ఒక విద్యార్థి లోపాలు, బలహీనతలకు కారణాలను సరైన నిరూపణలతో తెలుపుతుంది
1) i, ii 2) i, iii 3) ii, iv 4) iii,iv

**156.** వెంకటస్వామి అనే గణిత ఉపాధ్యాయుడు తను బోధించే 8 వ తరగతి విద్యార్థుల నిర్దుష్టమైన బల, దుర్బలాంశాలను కనుక్కున్నాడు. ఆ ఉపాధ్యాయుడు చేపట్టిన మూల్యాంకనం?
1) రూపణ 2) లోపనిర్ధారణ
3) సంకలన 4) ప్రాగుక్తిక

**157.** ఉపాధ్యాయుల బోధనా విధానాన్ని అంచనా వేయడానికి ఉపయోగపడే పాండిత్యేతర మూల్యాంకన సాధనం?
1) శోధనా సంచిక 2) సాంఘిక మితి
3) నిర్ధారణ మాపని లేదా అంచనా మాపని
4) సంఘటనా పత్రావళి

**158.** వ్యాసరూప ప్రశ్నల వల్ల ప్రయోజనం
i) విషయాన్ని తర్కబద్ధంగా, హేతుబద్ధంగా వ్యవస్థీకరించే సామర్థ్యాలను పరీక్షించవచ్చు
ii) భావస్వేచ్ఛకు అవకాశం.
iii) విశ్వసనీయత ఉంటుంది
iv) ఊహాత్మక ఆలోచన, సృజనాత్మకతను ప్రదర్శించడానికి అవకాశం కల్పిస్తాయి.
1) i, ii, iii 2) i, ii, iv
3) i, ii, iv 4) i, ii, iii, iv

**159.** AMTI (Association of Mathematics Teachers of India) ఎక్కడ ఉంది?
1) చెన్నై 2) హైదరాబాద్
3) ముంబయి 4) ఢిల్లీ

**160.** మనో విజ్ఞానశాస్త్ర సంసిద్ధత, అభ్యాస ఫలిత నియమాల మీద ఆధారపడిన బోధనా పద్ధతి?
1) అన్వేషణ 2) ప్రకల్పన
3) సమస్యా పరిష్కార 4) సంశ్లేషణ

**Key**

| | | | | |
|---|---|---|---|---|
| 127-3 | 134-2 | 141-1 | 148-1 | 155-3 |
| 128-4 | 135-4 | 142-4 | 149-3 | 156-2 |
| 129-4 | 136-1 | 143-3 | 150-4 | 157-3 |
| 130-2 | 137-3 | 144-2 | 151-4 | 158-3 |
| 131-1 | 138-3 | 145-3 | 152-1 | 159-1 |
| 132-2 | 139-2 | 146-1 | 153-3 | 160-2 |
| 133-3 | 140-2 | 147-4 | 154-2 | |

తిరుపతి శ్రీప్రజ్ఞకి చెందిన నిపుణులు ఈ నమూనా ప్రశ్నపత్రాన్ని రూపొందించారు

## సాంఘికశాస్త్ర బోధన పద్ధతులు

### అభ్యాస ప్రశ్నలు

1. కిందివాటిలో ఏ బోధనాపద్ధతి సాంఘికశాస్త్రాన్ని మిగిలిన అన్ని శాస్త్రాలతో సహసంబంధ పరుస్తూ బోధిస్తుంది?
1) ప్రాజెక్టు పద్ధతి 2) ఉపన్యాస పద్ధతి
3) పర్యవేక్షిత అధ్యయనం 4) మూలాధార పద్ధతి

2. కఠిన భావాలు, అంశాలు, సిద్ధాంతాలను చెప్పడానికి అనువైన పద్ధతి ఏది?
1) సమస్యాపరిష్కార పద్ధతి 2) ఉపన్యాస పద్ధతి
3) సామాజీకీకృత కథనం 4) ప్రాజెక్టు పద్ధతి

3. ప్రాజెక్టు పద్ధతికి సంబంధించని సూత్రం ఏది?
1) పరిశీలన ద్వారా అభ్యసనం
2) చేయడం ద్వారా అభ్యసనం
3) జీవించడం ద్వారా అభ్యసనం
4) సాంఘికశాస్త్ర ప్రయోగశాలలో ప్రయోగాలు చేస్తూ కొత్త విషయాలు కనుక్కోవడం

4. కిందివాటిలో 'న్యాయ-ధర్మ విచారణ' అనే బోధనా వ్యూహం ఉపయోగించి బోధించగల పాఠ్యాంశం?
1) గ్రామీణ ఆర్థికవ్యవస్థ 2) భారతదేశం-నదులు
3) ప్రజలు-నివాస ప్రాంతాలు
4) ఆహార భద్రత-ప్రభుత్వ చర్యలు

5. జాహ్నవి అనే సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు పదో తరగతి విద్యార్థులకు "ప్రజా పంపిణీ వ్యవస్థ" గురించి బోధించడానికి తమ ఊరిలోని చౌకధరల దుకాణానికి తీసుకువెళ్లారు. ఆమె బోధనలో ఉపయోగించిన పథకం?
1) పాఠశాల శిబిరం 2) విహార యాత్ర
3) క్షేత్ర పర్యటన 4) విజ్ఞాన యాత్ర

6. ఒక సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు గ్రామ పంచాయతీ విధులను బోధించడానికి తన గ్రామంలో సర్పంచ్ చేసే పనులను ఉదహరించడం ద్వారా సర్పంచ్ విధులను బోధించారు. ఇక్కడ ఆ ఉపాధ్యాయుడు ఉపయోగించిన బోధనా నియమం?
1) సరళత నుంచి క్లిష్టతకు
2) మూర్త నుంచి అమూర్తానికి
3) తెలిసిన విషయం నుంచి తెలియని విషయానికి
4) మొత్తం నుంచి భాగాలకు

7. భారత రాజ్యాంగం సమాఖ్య రాజ్యాంగమా? లేదా ఏక కేంద్ర రాజ్యాంగమా? అనే విషయాన్ని బోధించేందుకు ఉపయోగించదగిన చర్చా పద్ధతి?
1) సెమినార్ 2) వాగ్వాదం
3) జట్టు చర్చ 4) రౌండ్‌టేబుల్ సమావేశం

8. "పెద్దనోట్ల రద్దు, GST అమలు లాంటి చర్యలు దేశ GDP పెరుగుదలకు ఏ విధంగా సహాయపడతాయి"? అనే ప్రశ్న ఏ రకమైంది?
1) సారాంశ ప్రశ్న 2) పరిశీలనాత్మక ప్రశ్న
3) విమర్శనాత్మక ప్రశ్న 4) వివరణ/వర్ణన ప్రశ్న

9. సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు 'ప్రశ్నించడం' అనే యుక్తిని వాడినప్పుడు ఎలాంటి ప్రశ్నలు అడగకూడదు?
1) సందిగ్ధంగా ఉన్న ప్రశ్నలు
2) సులభమైన భాషలోని ప్రశ్నలు
3) ఎకో ఎఫెక్ట్ ప్రశ్నలు 4) ఆలోచింపచేసే ప్రశ్నలు

10. బోధన ద్వారా లక్ష్యాలను సాధించడానికి కావలసిన మార్గాలను ఎన్నుకోవడం బోధనా దశల్లో ఏ దశ?
1) బోధనాపూర్వ దశ 2) బోధనా నిర్వహణ దశ
3) బోధనానంతర దశ 4) ప్రణాళిక అమలు దశ

**సమాధానాలు**

1-1 2-2 3-4 4-4 5-3 6-3 7-2 8-3 9-3 10-1